## క్లుప్తంగా

### భద్రాద్రి రామసాయి ఆలయంలో విశేష పూజలు

నరసాపురం: పట్టణంలోని పాతబజార్ వలవలవారి వీధిలోని 110 ఏళ్ల చరిత్ర కలగిన భద్రాద్రి రామసాయి మందర్‌ను పునర్నించి 10 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం వార్షికోత్సవ వేడుక నిర్వహించారు. స్వామివారికి పంచామృత అభిషేకం, లక్ష చామంతి పుష్పాలతో పూజ, ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ ధర్మకర్త వలవల ధనలక్ష్మి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

### వ్యక్తిగత శుభ్రత పాటించాలి

పెనుగొండ: కిషోర్ బాలికలు, మహిళలు వ్యక్తిగత శుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే విజయకుమారి అన్నారు. రుతుక్రమ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ఇలపర్రులో అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన సదస్సు, ర్యాలీలు నిర్వహించారు. వ్యక్తిగత శుభ్రత, శానిటేషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన కిషోర్ బాలికలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

### కొత్తపాలెంలో ఉపాధి కూలీ మృతి

మొగల్తూరు: ఉపాధి హామీ పథకంలో పంటబోదె తవ్వుతుండగా ఓవ్యక్తి మృతి చెందిన విషాద ఘటన సోమవారం జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తపాలెంకు చెందిన పోతుల వెంకటేశ్వరరావు (70) ఉదయం గ్రామంలో చేపట్టిన పంటబోదె తవ్వకంలో పాల్గొన్నాడు. పనులు చేస్తుండగా హఠాత్తుగా కుప్పకూలిపోవడంతో సహచర కూలీలు సపర్యలు చేస్తుండగానే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. వెంకటేశ్వరరావు మృతదేహాన్ని ఎంపీడీవో ఆర్‌సీ ఆనంద్ కుమార్, ఏపీవో వై శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి జయరాజు తదితరులు సందర్శించి, నివాళులర్పించారు.

### పాలకొల్లు లయన్స్ క్లబ్‌కు ద్వితీయ ఉత్తమ అవార్డు

పాలకొల్లు సెంట్రల్: పట్టణ లయన్స్ క్లబ్ సేవలకు గుర్తింపుగా ద్వితీయ ఉత్తమ క్లబ్ అవార్డు అందుకున్నట్లు అధ్యక్షుడు ముచ్చర్ల వెంకట సత్యనారాయణ తెలిపారు. ఆదివారం భీమవరం పెద అమిరంలో రాధాకృష్ణ కన్వెన్షన్ సెంటర్‌లో లయన్స్ క్లబ్ మల్టీపుల్ డిస్ట్రిక్ట్ కన్వెన్షన్‌లో నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకూ ఉన్న లయన్స్ క్లబ్ జిల్లాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ అధ్యక్షుడు అనిల్‌కుమార్ శేఠ్, అంతర్జాతీయ డైరెక్టర్ చిగురుపాటి వరప్రసాద్ చేతులు మీదుగా పట్టణ లయన్స్ క్లబ్‌కు ద్వితీయ ఉత్తమ క్లబ్ అవార్డు అందుకునట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడితో పాటు సెక్రటరీ చల్లా ఆదినారాయణ, ట్రెజరర్ మాఘం శ్రీనివాసరావును క్లబ్ సభ్యులు డాక్టర్ సీహెచ్ సత్యనారాయణమూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కారుమూరి నరసింహారావు, కారుమూరి రామలింగేశ్వరరావు, కట్టా రామకృష్ణ, ఎన్‌వీవీఎస్ పాపారావు నాయుడు, నందుల సీతారామారావు, సొలస రాంప్రసాద్, పెద్దిబొట్ల లక్ష్మీనారాయణ, కొమ్ముల మురళీకృష్ణ, అధికారి కృష్ణ, రేపాక ప్రవీణ్‌భాను అభినందనలు తెలియజేశారు.

### కమ్యూనిటీ హాల్ ప్రారంభం



లిఖితపూడిలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన చీఫ్‌విప్ ముదునూరి

నరసాపురం: నరసాపురం మండలం లిఖితపూడి గ్రామంలో రూ.15లక్షలతో నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను సోమవారం ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు పంక్షన్లు నిర్వహించేందుకు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఓపక్క సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తు సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్, ఎంపీటీసీ చిన్న వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, వంగలపూడి జక్కరయ్య పాల్గొన్నారు.

### గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ

పాలకొల్లు సెంట్రల్: గణితంలో పట్టు సాధించాలంటే అతివేగంగా పట్టికలు తయారు చేసే విధానాన్ని నేర్చుకోవాలని ఉపాధ్యాయులు ఎస్ మహారాజు తెలిపారు. సోమవారం గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థులకు గణితంలో పట్టికలను ఈజీ పద్ధతిలో తయారు చేయడంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గణితంలో సూత్రాలు, గుణకారం, భాగాహారం వాటిపై సులభతరంగా వేగంగా నేర్చుకునే విధానాలపై అవగాహన కల్పించారు. ఇండియా మ్యాప్ ద్వారా రాష్ట్రాలను గుర్తించడంపై శిక్షణ ఇచ్చారు. విజ్ఞాన విషయాలపై శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించి విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయాధికారిణి వి. శాంతకుమారి, బ్యాంక్ అధికారి వి భవానీ, వి వెంకట్రావు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికీ పథకాల లబ్ధి



పాలకొల్లులో మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, ఎస్సీ కమిషన్ మెంబర్ ఆనంద ప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ శేషుబాబు, యడ్ల తాతాజీ, గుణ్ణం నాగబాబు, పార్టీ శ్రేణులు



యలమంచిలి మండలం మేడపాడు నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ



పాలకొల్లు మెయిన్‌రోడ్డులో పాదయాత్ర చేస్తున్న కవురు శ్రీనివాస్, ఆనందప్రకాష్, శేషుబాబు, యడ్ల తాతాజీ, గుణ్ణం నాగబాబు, పార్టీ శ్రేణులు

- ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి
- వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ర్యాలీలు

నరసాపురం: రాష్ట్రంలో జనరంజక పాలన సాగుతోందని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గడిచిన నాలుగేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెల్లరేషన్‌కార్డుదారులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షలు వరకూ వివిధ రూపాల్లో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి వారికి లబ్ధి చేకూర్చారని వివరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గోదావరి పంటు రేవు వద్ద నుంచి ర్యాలీ స్టీమర్‌రోడ్డు, మెయిన్‌రోడ్డు మీదుగా సాగింది. ర్యాలీని ప్రారంభించి ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని చెప్పారు. ఈ నాలుగేళ్లలో ముఖ్యమంత్రి జగన్ దేశంలోని మిగతా రాష్ట్రాల ముఖ్యమంత్రులు తనవైపు చూసేలా చేసుకున్నారని పేర్కొన్నారు. కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి నాటి స్వర్ణయుగం పాలన సాగుతోందని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, పార్టీ ముఖ్య నేతలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**మేడపాడు నుంచి పాలకొల్లు వరకూ బైక్ ర్యాలీ**

యలమంచిలి: జై జగన్ నినాదాలతో వైఎస్సార్ సీపీ నాయకులు కదంతొక్కారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు పేదల ఇళ్ల స్థలాలను శ్మశానవాటికలతో పోల్చడాన్ని నిరసిస్తూ సోమవారం మేడపాడు సెంటర్ నుంచి పాలకొల్లు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సొసైటీల త్రిసభ్య కమిటీ చైర్మన్లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మధ్యాహ్నాం మేడపాడు సెంటర్ నుంచి ప్రారంభమైన ఈబైక్ ర్యాలీని ఎంపీపీ రావూరి వెంకటరమణబుజ్జి ప్రారంభించారు. మేడపాడు, అడవిపాలెం గ్రామాల మీదుగా ర్యాలీ పాలకొల్లు చేరుకుంది. ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకొల్లులో ర్యాలీ, భారీ బహిరంగ నిరసన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు సర్పంచ్‌లు చిలుకూరి సుబ్బారావు చౌదరి, కవురు గోపి, పాలంకి శ్రీనివాసరావు, కామిశెట్టి సాయిబాబా, ఆకుల సూరిబాబు, గటిగంటి మహేష్, పొన్నమండ నాగరాజు, మేడిది విజయ జ్ఞానమణి, దంగేటి రాజమణి, గంటా శాంతకుమారి ఎంపీటీసీ సభ్యులు డేగల సూర్యప్రభ సొసైటీ త్రిసభ్య కమిటి చైర్మన్‌లు గుర్రాల వెంకట్రావు, గుబ్బల రామకృష్ణ, చివటపు నాగేశ్వరరావు, బొంతు వెంకట కర్ణారెడ్డి నాయకులు బోనం బులివెంకన్న, ఉచ్చుల స్టాలిన్, వీరా ఉమాశంకర్, గంధం సత్యకీర్తి, విప్పర్తి నవీన్, పొత్తూరి రంగరాజు, దొంగ విజయ్‌కుమార్, తోట రామకృష్ణ, లంక చిరంజీవి, మోకా ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.

**అవినీతి రహిత పాలనను స్వాగతిస్తున్న ప్రజలు**

పాలకొల్లు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెనుక పేదల శక్తి దాగి ఉందని, ఏ దుష్ట శక్తులు ఆయన విజయాన్ని అడ్డుకోలేవని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ స్పష్టం చేశారు. పేదలకు ఇచ్చిన సెంటు భూమి సమాధి కట్టుకోవడానికి పనికి వస్తుందని చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు నిరసిస్తూ పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం నినాదంతో ఎమ్మెల్సీ శ్రీనివాస్ నాయకత్వంలో సోమవారం నిర్వహించిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ప్రతిపక్ష పార్టీల వెన్నులో వణుకు పుట్టించారు. ర్యాలీ అనంతరం పట్టణంలోని బీఆర్‌ఎంవీ మునిసిపల్ హైస్కూల్ ఆవరణలో ఎమ్మెల్సీ శ్రీనివాస్ మాట్లాడారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు వలంటీర్ల వ్యవస్థ ద్వారా అవినీతి రహిత పాలనను అందిస్తున్న సీఎం జగన్‌ను 2024 ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే నిమ్మల డ్రామాలకు, వికృత చేష్టలకు తెరపడనుందని శ్రీనివాస్ అన్నారు. అభివృద్ధి పనులపై చర్చలకు సిద్ధమని ఎమ్మెల్యే నిమ్మలకు బహిరంగ సవాల్ విసిరారు. లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తూ నిరుద్యోగ భృతి ఇస్తానని మోసపూరిత హామీలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో గ్రూపులున్నాయని ప్రతిపక్షం చేస్తున్న కుట్రను తిప్పికొడుతూ 2024లో పాలకొల్లులో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన 600 హామీలు అమలు చేయని చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ చింతలపూడి పార్టీ పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, జడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి, చిట్టూరి ఏడుకొండలు, రావూరి కోటి మురళీకృష్ణ, ఉచ్చుల స్టాలిన్, డీటీడీసీ బాబు మాట్లాడారు.

**భారీ మోటార్ సైకిల్ ర్యాలీ**

ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీ వైసీపీ కార్యాలయం నుంచి పూలపల్లి వైజంక్షన్ మీదుగా పూలపల్లి, లాకుల సెంటర్, గాంధీ బొమ్మల సెంటర్, బ్రాడీపేట బైపాస్‌రోడ్డు, కోడిగట్టు, మెయిన్‌రోడ్డు, పెదగోపురం, యడ్లబజార్ సెంటర్, మారుతీ సెంటర్, లాకుల సెంటర్ మీదుగా బీఆర్‌ఎంవీ మునిసిపల్ హైస్కూల్ వరకు సాగింది. ర్యాలీలో పోడూరు, యలమంచిలి, పాలకొల్లు మండలం, పాలకొల్లు పట్టణం నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేశారు. పాలకొల్లు మెయిన్‌రోడ్డులో శ్రీనివాస్ పాదయాత్ర చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, అడబాల వెంకటరమణ, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, జేసీఎస్ కన్వీనర్లు పార్శి వెంకటరత్నం, ఎంఎస్ వాసు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్, పార్టీ కార్యదర్శి పెన్మెత్స ఏసురాజు, మహిళా నాయకులు మద్దా చంద్రకళ, భవాని, రమణ, రాజశ్రీ, వైస్‌ఎంపీపీలు పడవల సునీల్‌బాబు, యన్నాబత్తుల నాగేశ్వరరావు, గుబ్బల సత్యనారాయణ, ఆలయాల చైర్మన్‌లు కోరాడ శ్రీనివాస్, కావలి శ్రీనివాస్, జోగి వెంకటేశ్వరరావు, నంబూరు గంగా పవన్, అప్పారి నాగరాజు, బండి రమేష్, మోర్త గిరీష్, తలుపుల భుజంగరాజు, వార్డు ఇన్‌చార్జ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే పరమావధిగా పని చేస్తా



భారీ కేక్‌ను పార్టీ నాయకుల సమక్షంలో కట్ చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



ముదునూరి జన్మదినం సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

- ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు
- ఘనంగా జన్మదిన వేడుక

నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పేదల సంక్షేమమే పరమావధిగా పని చేస్తానని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ముదునూరి జన్మదిన వేడుకను సోమవారం పట్టణంలో గోదావరిగట్టున ఉన్న అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆయన సమక్షంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంతో పాటుగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, అభిమానులు వచ్చి ముదునూరికి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను ముదునూరితో అభిమానులు కట్ చేయించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ తన పుట్టినరోజును ఇంతలా నిర్వహించిన అభిమానం చూపించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు కతజ్ఞతలు చెప్పారు. అనంతరం 10వేల మందికి విందు ఏర్పాటు చేశారు. పట్టణ యూత్ అధ్యక్షుడు ఆబోతు అర్జున్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కేంద్రపాలక మండలి సభ్యుడు పీడీ రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బర్రి లీల, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, దేవాంగ, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ల డైరెక్టర్లు మావూరి సత్యనారాయణ, బందన పూర్ణ, బీసీసెల్, బ్రాహ్మణసెల్ జిల్లా అధ్యక్షుడు కామన బుజ్జి, సీహెచ్ చినరెడ్డ ప్రుధవేజీ, పార్టీ సీనియర్ నాయకులు చాగంటి సత్యనారాయణ, వైకేఎస్, షేక్ బులిమస్తాన్, క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్ వై.నళినీజాన్‌కుమార్, అడిదల శరత్, బుడితి సుమన్, పార్టీ పట్టణ, మండల, మొగల్తూరు మండల, అధ్యక్షుడు భూసరపు జయ, దొంగ మురళి, కత్రి ఏసుబాబు, చదలవాడ మెర్లిన్, మల్లాడి బుజ్జి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, జెడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ముదునూరికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్, ఉండి ఇన్‌చార్జ్ పీవీఎల్ నర్సింహరాజు, పాలకొల్లు నేతలు యడ్లతాతాజీ, గుణ్ణం నాగబాబు తదితరులు ముదునూరిని కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

**మొగల్తూరు గాంధీ బొమ్మల సెంటర్లో..**

మొగల్తూరు: ముదునూరి ప్రసాదరాజు పుట్టిన రోజు సందర్భంగా మొగల్తూరు గాంధీ బొమ్మల సెంటర్లో ఏర్పాటు చేసిన కేక్‌ను సర్పంచ్ పడవల మేరీ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఉపసర్పంచ్ బోణం నర్సింహరావు కట్ చేశారు. నాయకులు కత్రి ఏసుబాబు, కుక్కల కృష్ణ మోహన్, పడవల సత్యనారాయణ, బొక్కా నాగరాజు, బొడ్డుపల్లి సుబ్బారావు, షేక్ బాషా, కోనాల ప్రసాద్,కుమార్ రాజా, చిక్కాల శ్రీనివాస్, కొండా ఆదాము,గురుజు చిన్ని,పత్తి రాంబాబు, వెలిగట్ల శ్రీనివాస్, పేరుపాలెం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో కమ్యూనిటీ భవనాల నిర్మాణం



తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథ రాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఆచంట సర్పంచ్ సరోజనీ, గ్రామస్తులు

పెనుగొండ: ఆచంటలో రూ.1.10 కోట్ల వ్యయంతో కమ్యూనిటీ భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టనున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. వచ్చే నెల 3న కమ్యూనిటీ భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టనున్నట్టు ఆయన వెల్లడించారు. ఆచంటకు చెందిన ఆయా సంఘాల నాయకులు సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరావుతో కలిసి వచ్చి సోమవారం తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. నగరి కులస్తులకు రూ.10 లక్షలు, దేవాంగులకు రూ.10 లక్షలు, నాయీ బ్రాహ్మణులకు రూ.10 లక్షలు, వెన్నపువారి పాలెంలో ఎస్సీ మ్యూనిటీ హాలుకు రూ.5 లక్షలు, కాపులపాలెంలో కాపు కమ్యూనిటీ భవనానికి రూ.20 లక్షలు, పెదపేటలో ఎస్సీ కమ్యూనిటీ భవనానికి రూ.20 లక్షలు, కాపు, శెట్టి బలిజ కమ్యూనిటీ హాల్‌కు రూ.13 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు రూ.12 లక్షలు, విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌కు రూ.10 లక్షలు తొలివిడతగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. నిర్మాణాలు ప్రారంభించిన అనంతరం అవసరమైన మేరకు అదనంగా నిధులు సమకూర్చుతామని భరోసా ఇచ్చారు. ఆచంట సర్పంచ్ కోట సరోజీని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జూన్ 3న శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్‌ల చేతుల మీదుగా అంకురార్పణ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, రామన్నపాలెం సర్పంచ్ యర్రంశెట్టి బుజ్జి, ఆచంట ఉప సర్పంచ్ అడ్డాల పెద్దిరాజు, కృష్ణదేవరాయ కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే

పెనుగొండ: చంద్రబాబు ఇచ్చిన హామీలను మరచిపోయే గజని అని, హామీలు నెర వేర్చని పచ్చి అబద్ధాల కోరు అని ములపర్రు వ్యవసాయ సహకార పరపతి సంఘ చైర్‌పర్సన్ యాండ్ర మంగాదేవి విమర్శించారు. సోమవారం ములపర్రులో ఆమె మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని పూర్తిగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. నిరుద్యోగ భృతి రూ.3వేలు ఇస్తామని నమ్మబలికి అమలు చేయని అబద్ధపు మనిషి చంద్రబాబు అన్నారు. మహిళలకు డ్వాక్రా రుణాలు మాఫీ అని మొండి చేయి చూపారన్నారు. మహిళలు చంద్రబాబు పాలనలో ఆర్థికంగా చితికిపోయారన్నారు. మరలా దగా చేయడానికి రాజమండ్రి మహానాడులో దగాపూరిత మ్యానిఫెస్టో విడుదల చేసారన్నారు. దేశంలో ఇచ్చిన హామీలను 99 శాతంకు పైగా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. చంద్రబాబు ఎన్ని ప్రయత్నాలు చేసినా సీఎం జగన్ తిరిగి అధికారం చేపట్టడం ఖాయమని, వైఎస్సార్ సీపీకి మద్దతు పలకడానికి మహిళలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు యాండ్ర శ్రీను, కలగట్ల సాగర్, కేశవరపు రమేష్, కే సుబ్రహ్మణ్యం, గుత్తుల రాంబాబు, కొల్లాటి అబ్బులు పాల్గొన్నారు.

### దళిత వ్యతిరేకి చంద్రబాబు

మొగల్తూరు: దళితులపై చంద్రబాబు కపట ప్రేమ ఒలకబోస్తున్నాడని ఏఎంసీ మాజీ చైర్మన్ కొల్లాబత్తుల రవికుమార్ ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బాబు దళిత వ్యతిరేకి అని అన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న సీఎం జగనన్న వెంటే దళితులుంటారని అన్నారు.